

22న బీచ్ కబడ్డీ పోటీలకు జట్ల ఎంపిక

ప్రజాశక్తి - సామర్లకోట

ఈ ఏడాది మే 2, 3, 4 తేదీల్లో కాకినాడ బీచ్‌లో నిర్వహించే 12వ బీచ్ కబడ్డీ పోటీలకు పురుషులు, మహిళల జట్లును ఈ నెల 22న ఎంపిక చేస్తామని జిల్లా కబాడీ అసోసియేషన్ కార్యదర్శి కొండపల్లి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ బీచ్ కబడ్డీ పోటీలు కాకినాడ జిల్లాలో నిర్వహించేందుకు అవకాశం వచ్చిందన్నారు. జిల్లా కబాడీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ పంతం నానాజీ పర్యవేక్షణలో జరుగుతాయని తెలిపారు. ఈ పోటీలో పాల్గొనే జిల్లా జట్లును ఈనెల 22వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కాకినాడ బీచ్‌లో ఎంపిక చేస్తామన్నారు. ఎంపికలో పాల్గొని క్రీడాకారులు పురుషులు 85 కిలోల బరువు, మహిళలు 75 కిలోల బరువు ఉండాలన్నారు. పూర్తి వివరాలకు 9642049777, 8555890993, 9705753588 నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

అప్రకటిత కోతలు..ఉక్కిరిబిక్కిరి...

- రోజుకు 2, 3 గంటలు విద్యుత్ కట్
- పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- ఉక్కపోతతో తప్పని ఇబ్బందులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో గత కొద్దిరోజులుగా అనధికార విద్యుత్ కోతలు అమలవుతున్నాయి. గత ప్రభుత్వం నుంచి కూటమి సర్కారు వరకూ మోపుతున్న విద్యుత్తు ఛార్జీల భారంతో వినియోగదారులు ఇప్పటికే తీవ్ర సతమతమవుతున్నారు. ట్రూ అఫ్, సర్దుబాటు ఛార్జీల పేరుతో ప్రభుత్వం అదనపు వసూళ్లు చేస్తుంది. రూ.150 నుంచి రూ.300 పైనే అదనపు బిల్లులు వినియోగదారులపై పడుతున్నాయి. ఈ నేపథ్యంలో అప్రకటిత కోతలతో వినియోగదారులను ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుంది.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కేటగిరి 1లో డొమెస్టిక్ కనెక్షన్లు 15,78,599, కేటగిరి 2లో కమర్షియల్ 1,77,440, కేటగిరి 3లో పరిశ్రమలకు 6,395, కేటగిరిలో 4లో కుటీర పరిశ్రమలు, వీధి దీపాలకు 36,476, కేటగిరి 5లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు 58,454, హెచ్‌డి సర్వీసులు 1165 మొత్తంగా 18,58,529 విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. ఫలానా సమయం అని చెప్పకుండా పలు ప్రాంతాల్లో రోజుకు రెండు నుంచి మూడు గంటలు కట్ చేస్తున్నారు. తరచూ అంతరాయాలు కలుగుతున్నాయి. చాలా కాలం నుంచి అధికారికంగా విద్యుత్ కోతలు లేవు. ఎక్కడో సాంకేతిక కారణాల వల్ల ఒకటి నుంచి రెండు గంటల అంతరాయం తప్పితే ప్రతిరోజూ నిర్ణీత సమయంలో కోతలు విధించిన దాఖలాలు లేవు. కొన్నిచోట్ల నిర్వహణ



పేరుతో అప్రకటిత కోతలు ఉంటున్నాయి. అయితే వినియోగం బాగా పెరుగుపోవడంతో ప్రస్తుతం మళ్లీ విద్యుత్ కోతలు విధిస్తుండడంతో జనం ఆందోళన చెందుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం అల్లాడుతున్న తరుణంలో కరెంటు కోతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కరెంట్ లేక రాత్రిళ్ళు దోమలు దండయాత్ర చేస్తున్నాయని జనం గగ్గోలు పెడుతున్నారు. చంటి పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అర్ధరాత్రి కోతలతో అంధకారం నెలకొంటుంది. విద్యుత్ ఆధారంగా నడిచే పలు చిన్న,మధ్య తరహా పరిశ్రమల యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కరెంట్ ఆధారంగా జీవనం సాగిస్తున్న కుట్టు మిషన్ల పనివారు, మహిళలు, కర్పెంటర్ పనులకు వెళ్లే కార్మికుల ఉపాధికి ఆటంకం కలుగుతుంది. కరెంటు సమయానికి రాక పల్లెలు, పట్టణాల్లో కుళాయిలు బంద్ అవుతున్నాయి. త్రాగునీటి కోసం జనానికి అవస్థలు తప్పడం లేదు.

పెరుగుతున్న డిమాండ్

ప్రస్తుతం ఎండలు మండుతున్నాయి. ఏప్రిల్ మూడో వారం ముగిస్తున్న తరుణంలో ఉష్ణోగ్రతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో డిమాండ్ సైతం పెరుగుతోంది. దీంతో కోతలు అనివార్యంగా కనిపిస్తున్నాయి. ప్రతి రోజూ విద్యుత్ కోటా మారుతూ వస్తుంది. పెరుగుతున్న డిమాండ్ ఆధారంగా కోటా పెరగాల్సి ఉంటుంది. ప్రస్తుతమే ఇలా ఉంటే వచ్చే మే నెలలో ఎలాంటి పరిస్థితి ఉంటుందోదన్న భయం ప్రజల్లో కనిపిస్తుంది. మరోవైపు ఏసీల వినియోగం బాగా పెరిగింది. దీంతో డిమాండ్ కు తగ్గట్లుగా సప్లై లేదు.

ఉపాధి కోల్పోతున్న కార్మికులు

బిల్డింగ్ పనుల కోసం యంత్రాల సహాయంతో చెక్కలను కోత కోయడం జరుగుతుంది. అలాగే ఎలక్ట్రికల్, పంప్లింగ్ పనిచేసేవారు, తాపీ మేస్త్రిలకు విద్యుత్ ఆటంకాల వలన పనులు ముందుకు సాగడం లేదు. గత కొన్ని రోజులుగా అనేక ప్రాంతాల్లో విధిస్తున్న కోతల వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వివిధ రకాల కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెల్డింగ్ వర్కర్ వర్కర్లు విద్యుత్ కోతల వల్ల అవస్థలు పడుతున్నారు. ఇలా విద్యుత్ ఆధారంగా పనిచేస్తున్న కార్మికులు ఉపాధికి గండి పడుతోంది.



సదస్సులో మాట్లాడుతున్న ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిష్టి

వక్ఫ్ సవరణ చట్టం రద్దుకు ఐక్య పోరాటాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

వక్ఫ్ ఆస్తులు, మైనార్టీ హక్కుల పరిరక్షణ కోసం మతాలకతీతంగా ఐక్య పోరాటాల నిర్వహించాలని పలువురు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో పట్టణ పౌర సంక్షేమ సంఘ కార్యదర్శి ఎస్.శ్రీనివాస్ అధ్యక్షతన 'వక్ఫ్ చట్ట సవరణ - పర్యవసనాలు' అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.ఎ.చిష్టి మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులను కాజేచేసేందుకే మోడీ ప్రభుత్వం ఈ సవరణ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ఈ చట్టం వల్ల వక్ఫ్ ఆస్తులకు రక్షణ లేకుండా పోతుందన్నారు. ప్రతి ఒక ఆస్తిని తమదే అని నిరూపించుకోవలసిన పరిస్థితి వక్ఫ్ బోర్డుకు ఏర్పడుతుందన్నారు. ఇంతటితో ఆగదని, అన్ని మైనారిటీ మతాలపై ఈ దాడి కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతానికి ముస్లింలపై పడిన బిజెపి ప్రభుత్వం తదుపరి క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, బౌద్ధులపై పడబోతుందని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా లౌకిక దృక్పథంతో పోరాటాలు సాగించాలని అన్నారు. ఇది మెజారిటీ, మైనారిటీల మధ్య జరుగుతున్న పోరాటం కాదని, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటమన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జి మాట్లాడుతూ వక్ఫ్ ఆస్తులపై బిజెపి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పి కొట్టాలన్నారు. వక్ఫ్ ఆస్తుల్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే ఈ సవరణ చట్టం తీసుకొచ్చిందని ఆరోపించారు. లౌకిక పార్టీలమని చెప్పుకునే టిడిపి, జనసేన పార్టీలు పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతుగా ఓటు వేయడం దారుణమన్నారు. ప్రస్తుతం దేశంలో వక్ఫ్ చట్టం పేరుతో రాజ్యాంగంపై దాడి జరుగుతుందన్నారు. పాస్టర్ల సంఘం నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ లంక పురుషోత్తమ దాస్ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. వక్ఫ్ చట్ట సవరణ వ్యతిరేక జాయింట్ యాక్షన్ వేదిక కన్వీనర్ మహమ్మద్ ముక్తార్ అలీ మాట్లాడుతూ వక్ఫ్ సవరణ చట్టాన్ని రద్దు చేసేంత వరకూ పోరాటాలు సాగుతూనే ఉంటాయని అన్నారు. హక్కుల పరిరక్షణ కొరకు జరిగే ఈ పోరాటంలో మతాలకతీతంగా అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో షాహి జామియా మసీద్ అధ్యక్షులు ఆశిక్ ఆలీ, జామియా మసీద్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ ఖాదర్, చోటి మసీద్ అధ్యక్షులు ఎస్.కె గౌస్, సిపిఎం మండల కార్యదర్శి దారపు రెడ్డి క్రాంతికుమార్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు, విశ్రాంత అధ్యాపకులు ముస్తఫా, సుకుమార్, స్టీఫెన్ చంద్ తదితరులు మాట్లాడారు. అనంతరం వక్ఫ్ సవరణ చట్ట పర్యవసానాలు, ఉద్యమాలపై ప్రజాశక్తి ప్రచురించిన ప్రత్యేక సంచికను సదస్సులో ఆవిష్కరించారు.

25, 26 తేదీల్లో క్రోమటోగ్రఫీపై వర్క్‌షాప్

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 25, 26 తేదీల్లో ఆధునిక క్రోమటోగ్రఫీ పద్ధతులపై ఆదిత్యలో 2 రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. శనివారం సంబంధిత వర్క్‌షాప్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం, యూకేకు చెందిన రాయల్ సొసైటీ అఫ్ కెమిస్ట్రీ సంయుక్తంగా ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ వర్క్‌షాప్‌కు నన్నయ యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగ బోర్డు అఫ్ స్టడీస్ ఛైర్మన్ డాక్టర్ బి.జగన్మోహన్ రెడ్డి కన్వీనర్‌గా వ్యవహారిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో


బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

కన్వీనర్ డాక్టర్ బి.జగన్మోహన్‌రెడ్డి, ఆదిత్య రసాయన శాస్త్ర విభాగాధిపతి కె.సురేష్‌కుమార్, అధ్యాపకులు కె.నాగు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కెమిస్ట్రీ విభాగం అధిపతులను ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.

సిపిఎం ఆధ్వార్యాన మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

సిపిఎం ఆధ్వర్యంలో నాగులాపల్లిలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో శనివారం సైకిల్ షాప్ వర్కర్స్ నాయకులు చింతపల్లి శ్రీనివాస్‌రెడ్డి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వేసవికాలం పూర్తయ్యే వరకు మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని కొనసాగిస్తామని



మజ్జిగను సరఫరా చేస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుర్రాల అప్పారెడ్డి, గుర్రాల వెంకటసుబ్బారెడ్డి, సిహెచ్.నారాయణరెడ్డి, కండేపల్లి సుబ్రమణ్యం, మినరల్ వాటర్ అధినేత బిల్లకుర్తి ఆంజనేయరెడ్డి పాల్గొన్నారు.

21న పాడా కార్యాలయంలో పిజిఆర్‌ఎస్

ప్రజాశక్తి - పిఠాపురం

ఈ నెల 21వ తేదీ సోమవారం మున్సిపల్ గెస్ట్ హౌస్‌లోని పాడా కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ పిజిఆర్‌ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాడా పీడీ ఎ.చైత్రవర్షిణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పిఠాపురం నియోజకవర్గానికి సంబంధించిన డివిజనల్, మండల స్థాయి అధికారులు అందరూ విధిగా సకాలంలో హాజరు కావాలని ఆదేశించారు. తమ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల ద్వారా అందజేయాలని ఆమె కోరారు.

454 సెల్ ఫోన్లు అందజేత

ప్రజాశక్తి - కాకినాడ

దొంగలించబడిన లేదా పోగొట్టుకున్న 454 సెల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేసి తిరిగి వాటిని బాధితులకు అందజేశారు. ఈ సెల్ ఫోన్ల విలువ సుమారు రూ.77.18 లక్షల వరకూ ఉంటుందని పోలీసులు వెల్లడించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్‌పి జి.బిందుమాధవ్ సంబంధిత సెల్‌ఫోన్‌లను బాధితులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9వ విడతగా 454 సెల్‌ఫోన్లతో కలిపి మొత్తం 2551 సెల్‌ఫోన్‌లను రికవరీ చేశామని తెలిపారు. రాబోయే నెలరోజుల్లో మరో 600 వరకు సెల్‌ఫోన్ బాధితులకు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దొంగలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్‌ఫోన్లపై ఫిర్యాదు కోసం మోబి ట్రాక్ సేవలను పొందేందుకు 9490617852 నెంబర్‌కు వాట్సాప్‌లో హాయ్ లేదా హలో అని మెసేజ్ చేయాలన్నారు. మెసేజ్ ఇచ్చిన తర్వాత వారికి లింకు వస్తుందని, ఆ లింకులో పూర్తి వివరాలు నమోదు చేయాలని సూచించారు. సైబర్


బాధితురాలికి సెల్‌ఫోన్‌ను అందిస్తున్న ఎస్‌పి బిందుమాధవ్

మోసాల నుంచి రక్షణ కోసం వీడియో కాల్స్, ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దని, సైబర్ నేరగాళ్ళ మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, లేదా సమీపంలోని పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలన్నారు. విహార యాత్రలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ఇంటికి తాళం వేసుకుని వెళ్లాలని, సంబధిత పోలీస్‌స్టేషన్లోనూ సమాచారం ఇవ్వాలని సూచించారు. తద్వారా దొంగతనాల అరికట్టేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్‌పి ఎంజెవి.భాస్కరరావు, ఎఆర్ శ్రీనివాసరావు, డిఎస్‌పి మనీష్ దేవరాజ్‌పాటిల్, ఎస్‌బి డిఎస్‌పి సిహెచ్.శ్రీరామకోటేశ్వరరావు, వివిధ విభాగాల సిఐలు పి.ఈశ్వరుడు, సన్యాసిరావు, టి.క్రాంతికుమార్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అవసరం

ప్రతీ నెల 3వ శనివారం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్రా, స్వచ్ఛంధ్రా కార్యక్రమం జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరిగింది. పిఠాపురంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జ్ అధికారి జి.వీరపాండ్యన్, కలెక్టర్ షాన్‌మోహన్, ఇతర ప్రజాప్రతినిదులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

పిఠాపురం స్థానిక బాదం మాధవరావు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రా కార్యక్రమం జిల్లా ఇన్‌ఛార్జ్ అధికారి జి.వీరపాండ్యన్ కలెక్టర్ షాన్‌మోహన్ మాజీ ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్‌ఎన్.వర్మ, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాసు, పాడా పీడీ ఎ.చైత్రవర్షిణి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. పాఠశాల ఆవరణంలోని పరిసరాలను శుభ్రం చేశారు. ఎలక్ట్రానిక్, ఎలక్ట్రిక్ వ్యర్థాలతో కలిగి దుష్పరిణామాలను వివరిస్తూ పాఠశాల విద్యార్థులు వేసిన రంగోలిలను పరిశీలించారు. ఈ సందర్భంగా వీరపాండ్యన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాందన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. కలెక్టర్ షాన్‌మోహన్ మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర స్ఫూర్తితో స్వచ్ఛ కాకినాడ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కనకారావు, పాఠశాల హెచ్‌ఎం. జి.శ్యాం బాబు, కన్జ్యూమర్ ఫారం మెంబర్ శుసి, తదితరులు పాల్గొన్నారు. **కాకినాడ** కలెక్టరేట్ ఆవరణలో పరిశుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి పి.త్రీనాథ్ ఆధ్వర్యంలో సిబ్బంది ఆవరణలోని వ్యర్థాలను సేకరించారు. మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రామ్మోహన్‌రావు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు, పౌరసరఫరాలు, వికాస కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక పి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చెత్త సేకరణ చేపట్టారు. ప్రిన్సిపల్ డాక్టర్ బివి.తిరుపాణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, ఎన్‌ఎస్‌ఎస్, ఎఎన్‌సి ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. **సామర్లకోట** స్థానిక రాజీవ్ గృహకల్ప కాలనీలో స్వచ్ఛతాహి కార్యక్రమాన్ని ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, కూడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కనకరాజు, కూటమి నాయకులు అడబాల కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, కంటే బాబు, యార్లగడ్డ చిన్ని, బలుసు వాసు, సరోజ్ వాసు, పెంకే వెంకటలక్ష్మి పాల్గొన్నారు. అలాగే స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం తోటకూర సాయి రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఇఇ ప్రభాకర్ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ఆవరణను సిబ్బంది శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఇ కిరణ్, ఎఇ రమేష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు. **ఏలేశ్వరం** నగర పంచాయతీ, మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌టిసి కాంప్లెక్స్ ఆవరణలో చెత్తను సేకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణ, మేనేజర్ శేషురాజు, సిబ్బంది పాల్గొన్నారు. **పెద్దాపురం** పచ్చదనం పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రజారోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి, మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, డిఇ డిఎస్.ప్రకాశరావు, మేనేజర్ యు.జ్యోతిరాణి, కౌన్సిలర్ విజ్జపు రాజశేఖర్, టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంది సత్యనారాయణ, తూతిక రాజు, జనసేన పట్టణ అధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు పాల్గొన్నారు. **రౌతులపూడి** మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అవగాహన ర్యాలీ నిర్వహించారుజ ఈ కార్యక్రమంలో ఎంపిపి గంటిమల్ల రాజ్యలక్ష్మి, ఎంపిడిఒ శివరామకృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు. **గండేపల్లి** మండల పరిషత్, పోలీస్‌స్టేషన్ వద్ద స్వచ్ఛంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిజ్ఞ అనంతరం అవగాహన ర్యాలీ నిర్వమించారు. **కరప** మండలంలోని నడకుదురు గ్రామంలో స్వచ్ఛంధ్ర కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేగల లలితకుమారి, ఎంపిడిఒ సలాది శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు వరిజ, బ్రహ్మానందం, పి వీరభద్రరావు, చంద్రకళ, ఉమామహేశ్వరి, సుబ్బలక్ష్మి, మెండు గోవిందు, తదితరులు పాల్గొన్నారు.


పిఠాపురంలో చెత్తను ఊడుస్తున్న ప్రత్యేకాధికారి వీరపాండ్యన్, కలెక్టర్ షాన్‌మోహన్


చెత్తను ఊడుస్తున్న ఎంఎల్‌ఎ చినరాజప్ప


కాకినాడలో చెత్తను ఊడుస్తున్న అధికారులు



ఏలేశ్వరంలో ప్రతిజ్ఞ చేస్తున్న మున్సిపల్ అధికారులు

బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా చిట్టిబాబు

ప్రజాశక్తి - ఏలేశ్వరం, ప్రత్తిపాడు

ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో రాజాల చిట్టిబాబు ప్యానెల్ విజయం సాధించింది. చిట్టిబాబు తన ప్రత్యర్థి ఆర్.వెంకట రావుపై 17 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. ఉపాధ్యక్షుడిగా కాపిశెట్టి శ్రీనివాసరావు, కార్యదర్శిగా సోము గౌరీశంకర్, కోశాధికారిగా పలివెల నాగేంద్రరాజు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా మాచికంటి శ్రీనివాస భారతి ఎన్నికయ్యారు. ఎన్నికల పర్యవేక్షకులుగా న్యాయవాదులు బాధ జాన్‌బాబు, మళ్ళ గంగాధర్, అచ్యుత రామారావు వ్యవహరించారు. విజేతలను సీనియర్ న్యాయవాదులు సిహెచ్.రామకృష్ణ, ఎ.కుక్కుటేశ్వరరావు, సిహెచ్.పుల్లయ్య, బుగతా శివ అభినందించారు.

కార్టూ'నిజం'



నగర పాలక సంస్థలో విలీనం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

నగర పాలక సంస్థలో ఇంద్రపాలెం పంచాయతీని విలీనం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. శనివారం ఇంద్రపాలెంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పలివెల వీరబాబు, నాయకులు సిహెచ్.విజయ్‌కుమార్ ప్రజా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇఒ శివప్రసాద్‌కి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఇంద్రపాలెం గ్రామాన్ని కాకినాడ కార్పొరేషన్‌లో విలీనం చేసి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇంద్రపాలెం మెయిన్ రోడ్డు మీదగా వెళ్తున్న భారీ లారీలను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. జలజీవన్ మిషన్లో అందరికీ తాగునీటిని సరఫరా చేయాలన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న కల్వర్టులు, డ్రెయినేజీలకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. పారిశుధ్య సిబ్బంది జీతాలు పెంచి, రెగ్యులర్‌గా ఇవ్వాలని కోరారు. ఇంద్రపాలెం మార్కెట్‌లో మాంసం విక్రయాలపై పంచాయతీ అధికారుల పర్యవేక్షణ రెగ్యులర్‌గా ఉండాలని కోరారు. మార్కెట్ బయట పార్కింగ్ స్థలం కేటాయించాలన్నారు. అల్లూరి సీతారామరాజు సెంటర్లో నిర్మించిన బ్రిడ్జికి రెండువైపులా రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వాసంశెట్టి చంద్రావు, టి.రాజా, వి.సూర్యం, కిరణ్ పాల్గొన్నారు.



అధికారులకు వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు


విజేతకు మెమొంటో అందిస్తున్న ఎంపిపి దొరబాబు

ఘనంగా స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మురారిలో ఉన్న హిమజ శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల మొదటి వార్షికోత్సవం కరస్పాండెంట్ తొండపు కుబేర్‌చక్రవర్తి ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవంలో విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు ఎంపిపి చల్లగళ్ళ దొరబాబు, సొసైటీ మాజీ అధ్యక్షులు పరిమి బాబు, ఉప సర్పంచ్ జాస్తివసంత్, సుంకవల్లి రమేష్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, యాజమాన్యం ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

కాలేయ సంబంధిత వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - కాకినాడ

ప్రపంచ కాలేయ దినోత్సవం సందర్భంగా స్థానిక మెడికవర్ హాస్పిటల్‌లో కాలేయ సంబంధిత వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ మనోజ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతీ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 19వ తేదీన వరల్డ్ లివర్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాలేయ సంబంధిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ప్రపంచ కాలేయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మానవ శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాల్లో కాలేయం ఒకటి అని, ఇది హానికరమైన విష పదార్థాలను శరీరం నుంచి బయటకు పంపిస్తూ, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో మారుతున్న జీవనశైలి, అలవాట్లు, కూర్చునే పద్ధతులు, వ్యాయామం లేకపోవడం వంటి కారణాలతో కాలేయ సమస్యలు వేగంగా పెరుగుతున్నాయన్నారు. రోజువారీ జీవనశైలిలో కొన్ని చిన్నచిన్న మార్పులు చేసుకుంటే, మనం కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు అని తెలిపారు. ఆకుపచ్చ కూరగాయలు, తాజా పండ్లు, అల్లం, వెల్లుల్లి, పప్పులు, వాల్‌నట్స్, మఖానా వంటి వాటిని ఆహారంలో చేర్చడం వల్ల కాలేయానికి మేలు చేస్తుందన్నారు. వేయించిన పదార్థాలు, అధిక కొవ్వు పదార్థాలు, ప్రాసెస్డ్ ఫుడ్స్ ను పూర్తిగా నివారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ ఎం.శుభాకర రావు మాట్లాడుతూ కాలేయాన్ని ఆరోగ్యంగా చూసుకోవడం ఎంతో ముఖ్యమని, అన్ని రకాల కాలేయ సంబంధిత సమస్యలకు మెడికవర్ హాస్పిటల్స్‌లో వైద్యం అందుతుందన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని చదలాడ గ్రామంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తడాల కొండరాజులు(51) మృతి చెందాడని పోలీసులు తెలిపారు. చదలాడ గ్రామానికి చెందిన కొండరాజులు శనివారం ఉదయం చేలో పనిచేసేందుకు వెళ్లి సాయంత్రం తిరిగి వస్తుండగా అదే సమయంలో తిరుపతి గ్రామం నుంచి ఉలిమేశ్వరం వెడుతున్న వరి కోతలు కోసే ట్రాలీ ట్రాక్టర్ కొండరాజులును ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ వి.మౌనిక పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం పెద్దాపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - రౌతులపూడి

మండలంలోని శృంగవరం గ్రామ శివారులో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు శనివారం దాడి చేశారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 5400 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

నాటుసారాతో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని వికె.రాయపురం గ్రామంలో నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. శనివారం జరిపిన దాడులలో గ్రామానికి చెందిన అజంగి వీరభద్రరావు సారా విక్రయిస్తుండగా అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టినట్లు ఎక్సైజ్ సిఐ కె.రామ్మోహనరావు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐ ఎంవివి.కుమార్, వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



వైసిపి శ్రేణులతో మాట్లాడుతున్న గిరిబాబు

అధికారంలోకి రావడమే లక్ష్యం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వైసిపిని తిరిగి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేయాలని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ ముద్రగడ గిరిబాబు అన్నారు. శనివారం మండలంలోని చింతలూరు, శరభవరం, ఏలేశ్వరం మండలంలోని అప్పనపాలెం, తిరుమాలి గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో పథకాలు, కూటమి పాలనలో వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభాలు

ప్రజాశక్తి - కరప

రైతులు రసాయనికి వ్యవసాయాన్ని వదిలి, ప్రకృతి వ్యవసాయం సాగించడం ద్వారా లాభాలు అధికంగా పొందవచ్చునని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ ధనలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని పెద్దాపురప్పాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు రైతులను ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. అందుకు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమం విఆర్ఒ డి.భరణికుమార్, పంచాయతీ కార్యదర్శి పి.వీరభద్రరావు, వ్యవసాయ సహాయకులు, విఏఎలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక అగ్నిమాపక కేంద్రం ఎడిఎఫ్ఒ ఎం.శ్రీహరిజగన్నాథ్ ఆధ్వర్యంలో స్థానిక సిహెచ్‌సి వద్ద సిబ్బంది, రోగులకు అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణ, అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలకు చెందిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం ఎల్ఎఫ్‌లు పిఆర్ఆర్.ప్రసాద్, వై.వీరబాబు, ఎఫ్ఎంలు కె.మురళీకృష్ణ, ఎండి యాకూబ్, ఎం.సురేష్, జి.చిరంజీవి పాల్గొన్నారు.



యువతతో మాట్లాడుతున్న ఎస్ఐ మోహన్‌కుమార్

కెమెరాలతో చోరీల నియంత్రణ

ప్రజాశక్తి - కాజులూరు

కెమెరాల ఏర్పాటుతో చోరీలను నియంత్రించ వచ్చని ఎస్ఐ ఎం.మోహన్‌కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని సలపాక గ్రామంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ ఆలయాలు, చర్చిలు, మసీదుల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాల వద్ద ఆయా యువజన సంఘాలు, పెద్దలు సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలన్నారు.

పాలకుల తీరు... ప్రజలు బేజారు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలో టిడిపి నాయకత్వంలోని కూటమి పాలకుల తీరుపై ప్రజలను ఆందోళన కల్గిస్తుంది. వక్ఫ్ సవరణ బిల్లుకు గత వారంలో పార్లమెంటులో ఆమోదం లభించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో ముస్లిం సంఘాలు, అభ్యుదయవాదులు, ప్రజా సంఘాలు దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలను జిల్లాలోనూ ఈ వారం కొనసాగాయి. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా సభలు, సమావేశాలతో పాటు నిరసన ర్యాలీలతో ఆందోళనలు మిన్నంటాయి. జిల్లా కేంద్రాలైన రాజమహేంద్రవరం, కాకినాడ పట్టణాలలో చేపట్టిన నిరసన ర్యాలీలలో పెద్ద సంఖ్యలో ప్రజలు, యువత పాల్గొని తమ మద్దతు తెలిపారు. తాజా నిర్ణయంతో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలపై జరుగుతున్న దాడులు మరోసారి చర్చనీయాంశం అయ్యాయి. ప్రజల మధ్య ఐక్యత మధ్య చిచ్చుపెట్టే ఇటువంటి నిర్ణయాలను కూటమిలో భాగస్వామ పార్టీలైన టిడిపి, జనసేన పార్టీలు సైతం వ్యతిరేకించకపోవటం కలవరానికి గురిచేస్తోంది. గత వారంలో పాస్టర్ ప్రవీణ్ అనుమానస్పద మృతి నేపథ్యంలో క్రైస్తవ సంఘాలు ఆందోళన బాట పట్టిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో పోలీసులు విచారణ పూర్తి చేసి ప్రవీణ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారంటూ తేల్చిచెప్పారు. అయితే ఇప్పటికీ పాస్టర్ మృతిపై క్రైస్తవ సంఘాలలో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. టిడిపి ప్రభుత్వం సమగ్ర విచారణ జరపలేదనే అభిప్రాయం నెలకొంది. వరుస ఘటనల నేపథ్యంలో టిడిపి, జనసేన పార్టీలలో ముస్లిం, క్రైస్తవ నాయకులు, కార్యకర్తలలోనూ ఆలోచన మొదలైంది. భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతోంది. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి ఆయా వర్గాలకు జవాబుదారీగా ఉండటంతో పాటు ప్రజల ఐక్యత పరిరక్షించేందుకు కృషి చేయాల్సి ఉంది.

'కందుకూరి'కి దక్కని చోటు

సంఘ సంస్కర్త, విద్యావేత్త కందుకూరి వీరేశలింగంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించటం సాహితీవేత్తలతో పాటు సామాన్యులను సైతం కలవరానికి గురి చేస్తోంది. కవులకు, కళాకారులకు పుట్టినిల్లైన రాజమహేంద్రవరం సాంస్కృతిక రాజధానిగా పేరుగాంచింది. ఈ ప్రాంతం నుంచి కందుకూరి వీరేశలింగం తన యావదాస్తిని ప్రజల కోసం ధారపోశారు. ఆయన స్థాపించిన విద్యా సంస్థలలో నేటికీ లక్షలాది మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. సమాజ పురోభివృద్ధి కోసం ఆనాటి మూఢచారాలపై సంస్కరణోద్యమ ఖడ్గధారిగా పేరుగాంచారు. అటువంటి వీరేశలింగం పంతులు పట్ల టిడిపి అనుసరిస్తున్నతీరు విమర్శలకు దారి తీస్తోంది. రాజమహేంద్రవరం వద్ద కోటిపల్లి బస్టాండ్ సర్కిల్‌లో గతంలో కందుకూరి విగ్రహాన్ని తొలగించి మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయం విధితమే. దీంతో కవులు, కళాకారులు ఆందోళనలకు దిగటంతో అదే బస్టాండ్‌లో ఓ వైపు నిర్మించి అప్పటి టిడిపి ప్రభుత్వం చేతులు దులుపుకుంది. ప్రముఖుల జయంతులు, వర్ధంతుల కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తామంటూ తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో కందుకూరిని విస్మరించటం విమర్శలకు దారితీసింది. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించాలని, జిల్లా నుంచి సారధ్యం వహిస్తున్న మంత్రి కందుల దుర్గేష్ ఆ దిశగా ప్రయత్నం చేయాలని కవులు, కళాకారులు, రచయితలు, అభ్యుదయ వాదులు కోరుతున్నారు.

అగ్గి రగిలితే బుగ్గే

ఓ వైపు మండుతున్న ఎండలు మరో వైపు అగ్ని ప్రమదాలు జిల్లా ప్రజలను కలవరానికి గురి చేస్తున్నాయి. గత వారం ప్రారంభంలో అనకాపల్లిలోని బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదం గురించి తెలిసిందే. ఈ ఘటనలో అక్కడికక్కడే పలువురు చనిపోగా, మరి కొందరు క్షతగాత్రులుగా మిగిలారు. ఈ ఘటన మరువక ముందే జిల్లాలోని చాగల్లు మండలం ఐ పంగిడిలో బాణాసంచా గోదాములో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవటంతో ప్రజలతో పాటు అధికార యంత్రాంగమూ ఉలిక్కిపడింది. అయితే ఈ ఘటనలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి బాణా సంచా తయారీ కేంద్రాలలో అమలు చేస్తున్న అగ్ని ప్రమాద నియంత్రణకు చర్యలు



చేపట్టాలి. అదే విధంగా అగ్ని మాపక శాఖలో సిబ్బంది కొరతను అధిగమించేందుకు చొరవ చూపించాలి. యంత్ర పరికరాలు అందుబాటులోకి తెచ్చి ప్రమాదాల నియంత్రణకు చర్యలు చేపట్టడంతో పాటు అగ్నిమాపక వారోత్సవాలలో అవగాహన కల్పించేలా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి.


గంగపుత్రుల గోస

వేటనిషేదం నేపథ్యంలో ప్రభుత్వ భరోసా కోసం గంగ పుత్రులు ఆశగా ఎదురు చూస్తున్నారు. చేపల పునరుత్పత్తి కాలం నేపథ్యంలో సుమారు 60 రోజుల పాటు చేపల వేట నిషేదం గత కొన్నేళ్ళుగా అమలవుతున్న విషయం విధితమే. అయితే వేటపై ఆధారపడి జీవించే కుటుంబాల కోసం నిర్వహించిన పోరాటాల నేపథ్యంలో ఎట్టకేలకు గత ప్రభుత్వాలు దిగొచ్చి బియ్యం, పప్పులు, ఇతర వంట సరుకులను అందించేవి. కాల క్రమంలో సరుకుల బదులుగా నగదు అందజేయటం ప్రారంభించిన పాలక ప్రభుత్వాలు క్రమేపీ కుటుంబాలకు భరోసాను దూరం చేస్తున్నాయి. గత ప్రభుత్వం రూ.10,000 భృతి అంటూ ప్రకటించి కొద్ది మందికి నగదు అందజేసి అర్హులకు సైతం మొండి చేయిచూపించింది. తాజాగా కూటమి ప్రభుత్వం రూ.20,000 ఇస్తామంటూ అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకూ ఎన్యుమరేషన్ ప్రక్రియకు సైతం శ్రీకారం చుట్టలేదు. ఈ నేపథ్యంలో భృతిపై నీలినీడలు కమ్ముకున్నాయా..? అనే సందేహం గంగ పుత్రులలో వ్యక్తమవుతోంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సకాలంలో భరోసా అందించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది.

ప్రజా దర్బార్‌లో వినతుల స్వీకరణ

ప్రజాశక్తి - తుని

మండలంలోని డి.పోలవరంలో శనివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ యనమల దివ్య పాల్గొని ప్రజలు, పార్టీ కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజలకు జవాబుదారీతనంగా పని చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. అధికారంలోకి వచ్చి 11 నెలలు పూర్తియిన సందర్భంగా ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా భూమి సరిహద్దు సమస్యలు 11, ఉపాధి కూలీ డబ్బులు చెల్లించడంలో జరుగుతున్న నిర్లక్ష్యంపై పలువురు ఆమెకు ఫిర్యాదు చేశారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై ఆయా శాఖ అధికారులతో మాట్లాడి కొన్ని సమస్యలను




వినతలను స్వీకరిస్తున్న ఎంఎల్ఎ యనమల దివ్య

అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించి సంబంధిత నివేదికను అధికారులు అందజేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకూ కోటనందూరు, తుని, తుని రూరల్, తొండంగి మండలాల్లో ప్రజా దర్బార్‌ను నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు యనమల రాజేష్, సిహెచ్.అబ్బాయి, ఎం.వెంకటేష్, ఎ.నర్సింహమూర్తి, పి.సోమేశ్వరరావు, రామ కృష్ణ, పి.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

జెఇఇ మెయిన్స్‌లో ఆదిత్య ప్రభంజనం

ప్రజాశక్తి - కాకినాడ

జెఇఇ-25 ఫలితాల్లో రెగ్యులర్ విద్యార్థులతోనే ఆదిత్య జాతీయ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించింది. ఆలిండియాలో కె.రుత్విక్ 23వ ర్యాంకు సాధించగా, ఆలిండియాలో 46వ ర్యాంకును పి.ఆదిత్య అభిషేక్ సాధించినట్లు ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ ఎన్.కృష్ణదీపక్‌రెడ్డి తెలిపారు. ఆలిండియా స్థాయిలో 109, 111, 112, 118, 135, 144, 155, 206, 212, 280, 300, 309, 342, 359క, 395, 524 వంటి వివిధ కేటగిరీల నుంచి తమ సంస్థ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటుకున్నారని అన్నారు. ఈ



ర్యాంకులు సాధించిన విద్యార్థులతో యాజమాన్యం ప్రతినిధులు

సందర్భంగా ర్యాంకులను సాధించిన విద్యార్థులతోపాటు, అందుకు కృషి చేసిన అధ్యాపకులను వారు అభినందించారు.

వాడివేడిగా గ్రామ సభ

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని సుంకరపాలెం పంచాయతీలో సర్పంచ్ టిల్లపూడి నాగేశ్వరరావు అధ్యక్షతన శనివారం జరిగిన గ్రామసభ వాడీవేడీగా సాగింది. ఈ సందర్భంగా పలు విషయాలపై గ్రామస్తులు అధికారులను నిలదీశారు. సర్వే నెంబర్ 125లోని భూమి తనదంటూ సర్పంచ్ ఆ భూమిని మార్కెట్‌కు దానం చేసినట్లు ప్రకటిస్తున్నారని, ఆ భూమి ఎవరిదో తేల్చాలని స్థానికులు గుత్తుల నాగేశ్వరరావు, మోపూరి రెడ్డినాయుడు, రవికుమార్ ప్రశ్నించారు. పంచాయతీలో 10 మంది సిబ్బంది జీతాలు తీసుకుంటున్నారని, అయితే వారంతా విధులకు హజరుకావడం లేదని పలువురు సభ దృష్టికి తెచ్చారు. ఎన్‌టిఆర్ సృజల స్రవంతి పథకంలో వసూలు చేసిన మొత్తానికి జమ ఖర్చులు తెలపాలని కోరారు. నగదు పుస్తకం తన వద్ద లేదని కార్యదర్శి తెలపడంతో స్థానికులు గ్రామ సభను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో ఘర్షణ వాతావరణం నెలకొంది. దీనిపై ఇన్‌ఛార్జ్ ఇఒపిఆర్‌డి విజెవి.రమణ స్థానికులను శాంతింప చేశారు. ప్రజలు లేవనెత్తిన పలు అంశాలకు ఆయన వివరణ ఇచ్చారు. ఈ సభలో ఎంపిటిసి గుత్తుల శ్రీనివాస్, ప్రజా సంఘాల నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, ఉంగరాల వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు మోపూరి వెంకటేశ్వరరావు, వడ్డి ఏడుకొండలు, పలివెల రవి, నాగాబత్తుల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా రన్ ఫర్ జీసస్ ర్యాలీ

ప్రజాశక్తి - యంత్రాంగం

సామర్లకోట పట్టణంలో మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు టి. బ్లెస్సింగ్ అధ్యక్షతన రన్ ఫర్ జీసెస్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఊబా జాన్‌మోజస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి కె.జయబాబు, ట్రెజరర్ వై.కరుణకుమార్, ఉపాధ్యక్షులు పి.తిమోతి, సంఘీయులు వి.జాన్, పి.ఆనంద్‌బాబు, ఎంఎ.జేమ్స్ పాల్గొన్నారు. **పెద్దాపురం** పట్టణంలో రన్ పర్ జీసస్ ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీని లూథరన్ హైస్కూల్ వద్ద కో-ఆర్డినేటర్ డాక్టర్ లంక పురుషోత్తమ దాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సుకుమార్, డాక్టర్ జాన్ పలివెల, డి.వెంకట్‌పాల్, జె.జోసెఫ్‌కుమార్, జి.చందుస్టీఫెన్, ఎ.



శంఖవరంలో ర్యాలీ చేస్తున్న క్రైస్తవులు

జాన్‌బాబు పాల్గొన్నారు. **శంఖవరం** మండలంలోని కత్తిపూడిలో రన్ పర్ జీసెస్ ర్యాలీ జరిగింది. స్థానిక చర్చి వద్ద క్రైస్తవ పెద్దలు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎస్.మధు.బాబు న్యాయవాది రాయి శ్రీను బ్రదర్ సో గుడ్ మోహన్ డాక్టర్ ఆనంద్ సతీష్ హరీష్ కత్తిపూడి మాజీ సర్పంచ్ సల్మాన్ సంఘ విశ్వాసులు చిల్డ్రన్స్ పాల్గొన్నారు.

నేటి నుంచి బాస్కెట్‌బాల్ శిక్షణా శిబిరం

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక రాజీవ్ గాంధీ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో పిఠాపురం బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వేసవి బాల,బాలికల బాస్కెట్‌బాల్ శిక్షణా శిబిరం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి బొజ్జ మాణిక్యాలరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 5-30 గంటల నుంచి 8.30 గంటల వరకూ, సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకూ శిక్షణతో పాటు పౌష్టికాహారం అందజేస్తామన్నారు. శిక్షణలో పాల్గొనే వారి వయస్సు 8 సంవత్సరాల పైబడి ఉండాలని అన్నారు. క్రీడాకారులు ఆధార్ కార్డు జిరాక్స్, తల్లిదండ్రులు ఫోన్ నెంబర్లు తీసుకురావాలని సూచించారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్స్ ఇస్తామన్నారు.

వేట నిషేధ పరిహారం అందించాలి

ప్రజాశక్తి - కాకినాడ

మత్స్యకారులందరికీ వేట నిషేధ పరిహారం అందించాలని సిఐటియు నాయకులు మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈనెల 15వ తేదీ నుంచి జూన్ 15 వరకు వేట నిషేధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించి వేట నిషేధ పరిహారానికి దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 18వ తేదీన ఒక్కరోజు మాత్రమే అవకాశం ఇచ్చిందన్నారు. చాలామంది దరఖాస్తు చేసుకోవడానికి మిగిలిపోయి ఉన్నారని, కావున గడువును పెంపుదల చేయాలని డిమాండ్ చేశారు. 2 నెలలపాటు మత్స్యకారులు వేటకు వెళ్లకపోవడంతో కుటుంబాన్ని పోషించుకోవడం చాలా కష్టతరం అవుతుందని, అటువంటి పరిస్థితుల్లో వేట నిషేధ పరిహారం వారికి కొంత ఊరటనిస్తుందని అన్నారు. వేట నిషేధ పరిహారం కోసం దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచకపోతే మత్స్యకారులందరినీ ఐక్యం చేసి పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

ఉచిత సీట్లకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - కరప

ప్రయివేట్ పాఠశాలలో 2025- 26 విద్యా సంవత్సరానికి పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ బి.కృష్ణవేణి, పి.సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-2026 విద్యా సంవత్సరంలో 1వ తరగతిలో 25 శాతం ఉచిత సీట్లు లాటరీ పద్దతిలో కేటాయించేలా షెడ్యూల్, మార్గదర్శకాలతో కూడిన నోటిఫికేషన్ ఉత్తర్వులను ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నెల 28 నుంచి మే 15 వరకూ అవకాశం ఉందన్నారు.

ప్రయోగాలపై ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక జగన్నాథపురం మల్లాడి సత్యలింగం నాయకర్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల గత 4 రోజులుగా నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణలో భాగంగా శనివారం సైన్స్ ప్రయోగాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రముఖ పాఠ్యపుస్తక రచయిత, సైన్స్ ప్రమోటర్ రాయపాటి శివ నాగేశ్వరరావు 28 సైన్స్ ప్రయోగాలు చేసి, వివరించి, విద్యార్థులతో చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని తెలిపారు. ఎంఎస్ఎన్ చారిటీస్ కార్యనిర్వహణాధికారి, సహాయక కమిషనర్, కరస్పాండెంట్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం పై విద్యార్థులలో ఆసక్తి పెంపొందించేందుకు, ప్రయోగాత్మక విజ్ఞానాన్ని ప్రోత్సహించేందుకు సైన్స్ ప్రయోగాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎంఎస్.సుబ్రహ్మణ్యం, బాల వేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ, సిసిఆర్‌టి రిసోర్స్‌పర్సన్ కెవిఎస్.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, MUSUNURI KANTHA RANI, W/o. Veera Venkata Satyanarayana, D.No. 5-156, Polina vari Street, Vangalapudi, Seethanagaram, E.G.District, A.P., PIN: 533287, I have changed my name from **MUSUNURI KANTA RANI** (Old Name) to **MUSUNURI KANTHA RANI** (New Name). Hence forth Iam being called **MUSUNURI KANTHA RANI,** W/o. Veera Venkata Satyanarayana, for all purpose.

వల్లభునికి రూ.2.91 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

తిరుపతిలోని శృంగార వల్లభ స్వామి ఆలయానికి శనివారం ఒకరోజు రూ.2,91,596 ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,05,,730, అన్నదాన విరాళాల ద్వారా రూ.58,801, కేశఖండన ద్వారా రూ.7,040, తులాభారం ద్వారా రూ.750, లడ్డు ప్రసాదం ద్వారా రూ.19,275 వచ్చిందన్నారు. యాత్రికులకు ఉదయం పులిహోర, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణాచార్యులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. తుని మండలం రాజుపేటకు చెందిన దాతలు అల్లు రామకృష్ణ, అరుణ వల్లభ స్వామికి 2.690 గ్రాముల వెండిని సమర్పించారనిఆలయ కార్యనిర్వహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా దాతలకు తీర్థప్రసాదాలను అందించారు.



రికార్డులను పరిశీలిస్తున్న డిఎస్‌పి

లాడ్జీల్లో పోలీసుల తనిఖీ

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలోని పలు లాడ్జీలను పోలీసులు తనిఖీలు నిర్వహించారు. డిఎస్‌పి డి.శ్రీహరిరాజు ఆధ్వర్యంలో సిఐ కృష్ణభగవాన్, ఎస్ఐ మురళీమోహన్ శనివారం రాత్రి తనిఖీలు చేపట్టారు. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల వరకు నిర్వహించే తనిఖీల్లో గంజాయి తరలింపు, వేశ్యవృత్తి, మత్తు పదార్థాల వినియోగం వంటి కార్యకలాపాలు జరగకుండా ఉండే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపడుతున్నట్లు డిఎస్‌పి తెలిపారు. లాడ్జిలో దిగిన వారి వివరాలకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. అనుమానితుల బ్యాగులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, ములగపూడి

టెండరు ప్రకటన

రి.క. నెం.01/2025

రౌతులపూడి మండలం, ములగపూడి గ్రామపంచాయతీకి 2025-26 సం॥నకు ఈ దిగువ సేవల వినియోగమునకు / సామాగ్రి సరఫరా చేయుటకు గాను సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు 28-04-2025వ తేదీన సోమవారం ఉదయం గం॥ 11.00ల వరకు టెండర్లు స్వీకరించబడును.

టెండరు షెడ్యూలు

వ.నెం.	పని వివరం	ధరావత్తు
1	గ్రామపంచాయతీ పారిశుద్ధ్యపు సేవలు - 4	రూ.500.00
2	గ్రామపంచాయతీనకు అవసరమగు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిలు మరియు పారిశుద్ధ్యపు పనిముట్లు వగైరా సరఫరా చేయుటకు	రూ.500.00
3	గ్రామపంచాయతీకి అవసరమగు మంచినీటి సరఫరా మరియు హ్యాండ్ బోర్లు సామాగ్రి సరఫరా	రూ.500.00
4	గ్రామపంచాయతీకి అవసరమగు వీధి లైట్లు (LED లైట్లు) విద్యుత్ విడిభాగములు సరఫరా చేయుటకు	రూ.500.00
5	బోర్ వెల్ ఆపరేటర్ - 1	రూ.500.00
6	వీధి దీపాలు రిపేరు చేయుటకు - 1	రూ.500.00

సం/- **టి.సత్యనారాయణ**
సర్పంచ్, గ్రామపంచాయితీ, ములగపూడి
రౌతులపూడి మండలం

సం/- **యమ్.శివబాబు**
పంచాయితీ కార్యదర్శి, గ్రామపంచాయితీ
ములగపూడి, రౌతులపూడి మండలం

In the Honourable Deputy Registrar of Chits at Razole

Arbitration Claim Petition No. 333/2021

Between:
M/s. Shriram Chits Pvt. Ltd., Razole Branch, Rep. by its Divisional Manager / G.P.A. Holder ***...Disputant***

AND

Yadla Srinivasa Rao & Others ***...Opponents***

1st Opponent: Yadla Srinivasa Rao, S/o. Venkat Rama Rao, Hindu, aged 50 years, Hotel Business, R/o. D.No. 2-89, Bharamvari Street, Razole, Razole Mandal.

2nd Opponent: Junnuri Suresu Kumar, S/o. Satyanarayana Murthy, Hindu, aged 31 years, Technical Assistant (MGNRGS), Rural Development Service, O/o. M.P.D.O. Office, Mamidikuduru, Mamidikuduru Mandal.

3rd Opponent: Yadla Rama Munush Kumar, S/o. Srinivasa Rao, Hindu, aged 30 years, Hotel Business, R/o. D.No. 2-89, Bharamvari Street, Razole, Razole Mandal.

4th Opponent: Yadla Rama Murthy, S/o. Venkata Rama Rao, Hindu, aged 55 years, Hotel Business, R/o. D.No. 2-89, Bharamvari Street, Razole, Razole Mandal. ***...Opponents***

నోటీసు

పై నెంబరు డిస్‌పూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 4,91,132/-లు** కొరకు క్లయిమ్ పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు డిస్‌పూట్ నందు అపోనెంట్స్ నుండి మీ యొక్క హాజరు నిమిత్తం ది. 22-4-2025వ తేదీన వాయిదా అయి వున్నది. కావున **ది. 22-4-2025వ తేదీ ఉదయం గం॥ 11.00 ని॥ల** లగాయితు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షముగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

By Order of
Deputy Registrar of Chits
KAKINADA

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - తాళ్ళరేవు

మండలంలోని పి.మల్లవరం పంచాయతీ గ్రాంటు గ్రామానికి చెందిన సూరంపూడి సూరిబాబుకు మంజూరైన సిఎం సహాయనిధి చెక్కును ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు శనివారం అందజేశారు. సూరిబాబు అనారోగ్యంతో ఇటీవల ఆసుపత్రిలో చేరి చికిత్స పొందారు. సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో ఆయనకు మంజూరైన రూ.3.58,900 చెక్కను శనివారం అందించారు.

IN THE COURT OF THE V ADDITIONAL JUDICIAL FIRST CLASS MEGISTRATE COURT KAKINADA

O.S. No. 23/2025

Between :
BANK OF BARODA,
Jawahar Street Branch, Kakinada, Represented by its Authorized Signatory
Vijay Hemanth Saladi ...Plaintiff
and
1) **M/s. Veerabhadra Mahila Shakthi Sangam,** Rep. by its President Pinapothu Venkata Lakshmi
2) **M/s.Veerabhadra Mahila Shakthi Sangam,** Rep. by its Secretary Pemmadi Kanaka Mahalakshmi
3) **Chekka Kanka Mahalakshmi**
4) **Dooda Durga**
5) **Maddi Sesha Ratnam**
6) **Chekka Rama Lakshmi**
7) **Gabu Naga Ratnam**
8) **Avanigadda Devi**
9) **Kamana Lakshmi**
10) **Tenkani Bhavani** ...Defendants

పై నంబర్ కేసు O.S.No. 23 of 2025 లో కోర్టు వారి ఆర్డర్ ప్రకారము ఎన్ని పర్యాయములు దావా సమన్లు పంపినప్పటికీ మీరు అనగా 1,2,3,4,8 & 9 ప్రతివాదులు అందుకోని యెడల కోర్టు వారి ఆర్డర్ ప్రకారము మీకు ఈ పేపర్ ద్వారా పై కేసులో ది.28-04-2025 తేదీన వాయిదా ఉన్నదని తెలియపరచడమైనది. కావున **ది.28-04-2025 న, 10.30 నిమిషములకు** మీరు అనగా 1,2,3,4,8 & 9 ప్రతివాదులు స్వయంగా గాని లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గాని కోర్టులో హాజరై ఆక్షేపనలు ఉన్న యెడల తెలియపరచుకోవలెను. లేనియెడల మీ అనగా 1,2,3,4,8 & 9 ప్రతివాదుల పరోక్షమందు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

వక్కలంక సత్యనారాయణమూర్తి
P(V). వాణిశ్రీ, M(T).రాజశ్రీ, T.S. రత్నాకర్, అడ్వకేట్స్,
డో.నెం.7-9-29, సాంబమూర్తి వీధి,
రామారావుపేట, కాకినాడ.సెల్: 98490 12112

In the Honourable Deputy Registrar of Chits at Razole

Arbitration Claim Petition No. 332/2021

Between:
M/s. Shriram Chits Pvt. Ltd., Razole Branch, Rep. by its Divisional Manager / G.P.A. Holder ***...Disputant***

AND

Yadla Srinivasa Rao & Others ***...Opponents***

1st Opponent: Yadla Srinivasa Rao, S/o. Venkat Rama Rao, Hindu, aged 50 years, Hotel Business, R/o. D.No. 2-89, Bharamvari Street, Razole, Razole Mandal.

2nd Opponent: Junnuri Suresu Kumar, S/o. Satyanarayana Murthy, Hindu, aged 31 years, Technical Assistant (MGNRGS), Rural Development Service, O/o. M.P.D.O. Office, Mamidikuduru, Mamidikuduru Mandal.

3rd Opponent: Challapu Venkata Mohana Babu Rao, S/o. Satyanarayana, Hindu, aged 56 years, Foreman grade-1, APEPDCL Ltd., Amalapuram, O/o. DEE Office, APEPDCL, Amalapuram, Amalapuram Mandal.

4th Opponent: Yadla Rama Murthy, S/o. Venkata Rama Rao, Hindu, aged 55 years, Hotel Business, R/o. D.No. 2-89, Bharamvari Street, Razole, Razole Mandal. ***...Opponents***

నోటీసు

పై నెంబరు డిస్‌పూట్ నందు కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 4,94,908/-లు** కొరకు క్లయిమ్ పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు డిస్‌పూట్ నందు అపోనెంట్స్ 1 నుండి 4 యొక్క హాజరు నిమిత్తం ది. 22-4-2025వ తేదీన వాయిదా అయి వున్నది. కావున **ది. 22-4-2025వ తేదీ ఉదయం గం॥ 11.00 ని॥ల** లగాయితు డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షముగా హాజరు కావలెను. లేని యెడల మీ యందు పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

By Order of
Deputy Registrar of Chits
KAKINADA

మహారాజశ్రీ 7వ అడిషనల్ డిస్ట్రిక్టు జడ్జి, పెద్దాపురం వారి కోర్టులో

G.W.O.P. 3/2025

(In the matter of estate of the minor Adapa Kavya Shanmukha, aged 15 years)

Between:
(1) Adapa Lakshmi Rajani, W/o. late Venkata Prasad, House wife, Hindu, aged 44 years, D.No. 67-4-4, Mallipudi Street, Ashok Nagar, Gandhi Nagar Post, Kakinada Urban.

(2) Adapa Kavya Shanmukha, D/o. late Venkata Prasad, Student, Hindu, aged 15 years, D.No. 67-4-4, Mallipudi Street, Ashok Nagar, Gandhi Nagar Post, Kakinada Urban. ***...Petitioners 1 & 2***

AND

Nil ***...Respondents***

పై నంబరు పిటీషనులో 2వ పిటీషనరు మైనరు అయినందున సదరు మైనరు తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ఆమె చదువు అభివృద్ధి నిమిత్తము విక్రయపరచుటకు గాను సదరు మైనరు 2వ పిటీషనరు తల్లిగారైన 1వ పిటీషనరు షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని విక్రయపరచుటకు గాను అర్హత కలిపించవలసినదిగా కోరుచూ పై నంబరు పిటీషను దాఖలు చేసియున్నందున సదరు విషయమై ఎవరికైననూ అభ్యంతరములు ఉన్న యెడల **ది. 23-04-2025వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియపరచుకొనవలెను. ఇందు విషయమై యావన్మందికి తెలియపరచడమైనది.

షెడ్యూలు

Kakinada District, Gandepalli Mandal, Rajanagaram Sub REgistry, Murari Village and Panchayat, Zeroiti Dry Land of an extent of Ac. 0.20 cents or 0.081 hectares on the East of Ac. 0.40 cents in the middle of Ac. 0.86 cents out of full extent of Ac. 7.21 cents within the following boundaries.

EAST: Land of Vegula Satyanarayana, **SOUTH:** Land of Jogi Veerababu. **WEST:** Land of Adapa Lakshmi Rajani, **NORTH:** Land of Koduri Raja Saraswathi.

B.V.S.T.RAMA RAO
Advocate
Rajamahendravaram